## తెలంగాణలో టిడిపికి పూర్వ వైభవం ?



**సత్యమేవ జయతే- తెలంగాణ** ఒకప్పుడు నైజాం గడ్డ మీద ప్రభంజనం సృష్టించిన టీడీపీ..పూర్వవైభవం కోసం సరికొత్త వ్యూహాలు రెడీ చేస్తోందట. సైకిల్ పార్టీ తెలంగాణలో మళ్లీ సవారీ చేయబోతుందా? తెలం గాణ గడ్డ మీద చంద్రబాబు వేస్తున్న స్కెచ్ ఏంటి?

**సర్పంచ్, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో టీడీపీ పోటీ?**

తెలంగాణపై మళ్లీ ఫోకస్ పెట్టారు టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో డీలా పడ్డ పార్టీకి పూర్వవైభవం తెచ్చేలా అడుగులు వేస్తున్నారట. సంక్రాంతి తర్వాత పూర్తిస్థాయిలో తెలంగాణ మీదే నజర్ పెట్టబోతున్నారట. జనవరి చివరి కల్లా తెలంగాణ టీడీపీ అధ్యక్ష నియామకం చేపట్టి, కార్యవర్గాన్ని ప్రకటించాలని భావిస్తున్నారట చంద్రబా బు. త్వరలో తెలంగాణలో జరగనున్న సర్పంచ్, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీ చేసే దిశగా తెలుగు దేశం పార్టీ అడుగులు వేస్తున్నట్లు సమాచారం

## హైకోర్టులో ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల




**సత్యమేవ జయతే హైదరాబాద్** తెలంగాణలో జిల్లా కోర్టుల్లో భారీగా ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారు. తాజాగానే హైకోర్టు నోటిఫికేషన్లు విడుదల చేసింది.అయితే ఇందులో 7వ తరగతి నుంచి 10 తరగతి అర్హతతోనే భర్తీ చేసే ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగాలు ఎక్కువగా ఉన్నాయి. మొత్తం 479 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. జిల్లాల వారీగా ఖాళీల వివరాలను కూడా వెల్లడించారు.

**ఈనెల 8 నుంచి అప్లికేషన్లు..**

అర్హత కలిగిన అభ్యర్థులు జనవరి 8వ తేదీ నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు జనవరి 31వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు.

18 నుంచి 34 సంవత్సరాల లోపు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. పోస్టును అనుసరించి రూ.19,000 నుంచి రూ.58,850 వరకు జీతం ఉంటుంది.

రాత పరీక్ష, ఇంటర్వ్యూ, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. మొత్తం 50 మార్కులకు పరీక్ష ఉంటుంది. ఇందులో 45 మార్కులకు రాత పరీక్ష ఉంటే.. మరో 5 మార్కులు ఇంటర్వ్యూకు కేటాయిస్తారు.

ఇందులో వచ్చే మార్కుల ఆధారంగా తుది జాబితాను ప్రకటిస్తారు. 45 మార్కుల్లో 30 క్వశ్చన్స్ జనరల్ నాలెడ్జ్ నుంచి వస్తాయి. మరో 15 మార్కులు జనరల్ ఇంగ్లీష్ నుంచి అడుగుతారని నోటిఫికేషన్ లో పేర్కొన్నారు.

ముఖ్య వివరాలు:

ఉద్యోగ నోటిఫికేషన్ %-% హైకోర్టు, తెలంగాణ రాష్ట్రం,

ఉద్యోగాలు %-% ఆఫీస్ సబార్డినేట్

ఖాళీలు %-% 479 పోస్టులు

అర్హతలు %-% 7వ తరగతి నుంచి 10వ తరగతి లోపు విద్యార్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

జీతం %-% రూ.19,000 నుంచి రూ.58,850 వరకు జీతం ఉంటుంది.

దరఖాస్తు విధానం %-% ఆన్ లైన్ చేసుకోవాలి.

దరఖాస్తులు ప్రారంభం %-% 8, జనవరి 2025

ఓసి, బీసీ అభ్యర్థులు రూ.600 చెల్లించాలి. ఇక ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.400 ఫీజు చెల్లించాలి.

దరఖాస్తులకు చివరి తేదీ -31 జనవరి 2025

రాత పరీక్షలు %-% ఏప్రిల్ 2025లో నిర్వహిస్తారు.

రాత పరీక్షలో మెరిట్ వచ్చిన అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ ఐదు మార్కులకు నిర్వహించడం జరుగుతుంది. రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూలో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

అధికారిక లింక్ https://tshc.gov.in/show ChildDoc Types?idR95ఈ కొత్త ఏడాదిలో రాష్ట్రంలో ఉన్న పలు కోర్టుల్లో భారీగా ఉద్యోగాలను భర్తీ చేయాలని హైకోర్టు నిర్ణయించింది.ఇటీవలనే ప్రకటన విడుదల చేసింది. మొత్తం1,673 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది.ఈ పోస్టుల్లో భాగంగానే%ౌ% ఆఫీస్ సబార్డినెట్ ఖాళీలను కూడా భరీ చేయనున్నారు.మొత్తం ఖాళీలు 1673 ఉండగా%ౌ% టెక్నికల్ -1277, నాన్ టెక్నికల్ %-% 184, తెలంగాణ జ్యుడీషియల్ మినిస్టీరియల్, సబార్డినేట్ సర్వీసెస్-212 ఖాళీలు ఉన్నాయి.పోస్టులను అనుసరించి అర్హతలు ఉంటాయి. కొన్ని పోస్టులకు టెన్త్ అర్హతతోనే దరఖాస్తు చేసుకోవచ్చు. కోర్టు మాస్టర్ అండ్ పర్సనల్ సెక్రటేరియస్ వంటి పోస్టులకు లా డిగ్రీతో పాటు పని అనుభవం కూడా ఉండాలి.

## మెగా జాబ్ మేళా ను విజయవంతం చేయాలి....

### జిల్లా లోని నిరుద్యోగ యువత ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలి...



**సత్యమేవ జయతే -ములుగు** ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ఆధ్వర్యంలో నేడు ములుగు జిల్లా గోవిందారావ్ పేట మండల చల్వాయి గ్రామం లో పి ఎస్ ఆర్ గార్డెన్ నందు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఈజీ ఎం ఎం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకోసం నిర్వహించబోయే చక్కటి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా ములుగు జిల్లా లోని ఆసక్తి గల యువతీ యువకులు అర్హత గల పదవ తరగతి, ఐ టి ఐ, పాల్ టెక్నీక్, డిగ్రీ, మరియు పీ జీ, సంబంధించి అర్హత గల వరకు చదివిన వారు ఈ జాబ్ మెలకు హాజరై వివిధ ప్రసిద్ధిగాంచిన ప్రవేట్ కంపేనీ నందు ఉద్యోగం పొందడానికి ప్రతియొక్క యువతీ యువకులు అందరూ హాజరుకావాలని కోరుతున్నాను.

# సూపర్‌వైజర్ వేధింపులు తాళలేక అంగన్వాడీ టీచర్ ఆత్మహత్యా యత్నం

**సత్యమేవ జయతే** ఎపి రామసముద్రంమండలం మాలేనత్తం పంచాయతీ కొండూరు గ్రామంలో అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న లావణ్య (32) ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ప్రస్తుతం ఆమె పుంగనూరులో ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆమె కథనం మేరకు.. తాను కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నా విధులు సక్రమంగా నిర్వహిస్తున్నానని చెప్పారు. తాను విధులు నిర్వహించే అంగన్వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్, సిడిపిఒ తనిఖీల నిమిత్తం వచ్చి తనను మానసికంగా వేధిస్తున్నారని వాపోయారు.పిల్లల సంఖ్య తక్కువగా ఉండడంతో 8 కిలో మీటర్ల దూరంలో ఉన్న రెడ్డివారిపల్లి అంగన్వాడీ కేంద్రానికి వెళ్లాలని సూపర్‌వైజర్ తనపై ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆమె ఈ పరిస్థితికి కారణమైన సూపర్‌వైజర్‌ను చంద్రకాంతమ్మను సస్పెండ్ చేయడంతో పాటు సిడిపిఒను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం సిఐటియు నాయకులు పి. శ్రీనివాసులు మాట్లాడుతూ ఐదేళ్లుగా సిడిపిఒ కార్యాలయంలో పాతుకుపోయిన సిబ్బంది ఇక్కడే మకాం వేయడంతో కింది స్థాయిలో ఉన్న హెల్పర్స్ అండ్ వర్కర్స్‌ను తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. గత వైసిపి పాలనలో కంటే కూటమి పాలనలో అరాచకాలు వేధింపులు ఎక్కువయ్యాయని వాపోయారు.అంగన్వాడీ సెంటర్‌ను విజిట్ చేయాలంటే ఆ సూపర్‌వైజర్‌కు సారే, చీర పెట్టడంతో పాటు రుచికరమైన బిర్యాని వండించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయని చెప్పారు. జీతం పెట్టాలంటే అందులో వాటా ఇవ్వాలని డిమాండ్ చాలా దారుణం అన్నారు.ఇప్పటికైనా ఉన్నత



స్థాయి అధికారులు ప్రక్షాళన చేసి ఇక్కడున్న సిడిపిపిఒను వేరే ప్రాంతానికి బదిలీ చేయాలని, సిబ్బందిని బదిలీ చేసి కొత్తవారిని నియమించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీవర్కర్ లావణ్యపై వేధింపులకు పాల్పడి, ఆమె ఆస్పత్రి పాలు కావడానికి కారణమైన సూపర్‌వైజర్‌ను వెంటనే సస్పెండ్ చేసి,చర్యలు తీసుకోవాలన్నారు.

లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేసి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులు, సిఐటియు నాయకులు హరినాథ్ శర్మ పాల్గొన్నారు.

రాయచోటి టౌన్ : అంగన్వాడీ వర్కర్ లావణ్యను వేధింపులకు గురి చేసిన సూపర్‌వైజర్ చంద్రకాంతమ్మను వెంటనే సస్పెండ్ చేయాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్( సిఐటియు ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి. భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు.

శనివారం రాయచోటి ప్రాజెక్టు కార్యాలయం దగ్గర అంగన్వాడీ వర్కర్స్‌తో కలిసి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పి బంగారు పాప, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు వి సిద్ధమ్మ, అరుణ, సుమలత, సురేఖ, భూదేవి పాల్గొన్నారు.

వెళ్లకపోతే జీతంలో కోత విధిస్తామని , సగం వేతనం ఇవ్వాలని లేకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరించారని పేర్కొన్నారు. సక్రమంగా విధులు నిర్వహిస్తున్నా ఉద్యోగం మానేయమని ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. తీవ్ర మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆమె చెప్పారు.సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీల ధర్నా అంగన్వాడీ వర్కర్ లావణ్య పై వేధింపులకు పాల్పడిన సూపర్‌వైజర్ చంద్రకాంతమ్మను సస్పెండ్ చేయాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు.శనివారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులు సిఐటియు ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌పై సూపర్‌వైజర్, సిడిపిఒ, అధికారులు, రాజకీయ నాయకులు వేధింపులు ఆపాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షురాలు మధురవాణి, సెక్రటరీ రాజేశ్వరి మాట్లాడుతూ రామసముద్రం మండలం కొండూరు గ్రామంలో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్ లావణ్య ను సూపర్‌వైజర్ వేధింపులకు గురిచేయడంతో ప్రాణం మీదికి తెచ్చుకున్నారని చెప్పారు.

# సమాచారమే ఆయుధం అది అర్ధవంతంగా, సులభంగా అందాలి

### దేశంలోనే తొలి ఆన్ లైన్ ఇన్ఫర్మేషన్ పోర్టల్

### తెలంగాణ యువకుల సరికొత్త ఆవిష్కరణ

**సత్యమేవ జయతే - హైదరాబాద్** అందరికీ అందుబాటులో సిటిజన్ సర్వీసుల ఇన్ఫర్మేషన్‌యూరూల్ పోర్టల్ ప్రారంభంలో వక్తలు ."సమాచారమే ఆయుధం , నేటి డిజిటల్ యుగంలో సమాచారం విరివిగా అందుబాటులో ఉన్నా అందులో చాలా వరకు తప్పు దోవ పాటించేదే ఎక్కువగా ఉంటుంది. మరీ ముఖ్యంగా పౌరులకు సిటిజన్ సర్వీసుల సమాచారం కొరతగా అందుతోంది. ఆ కొరతను యూ రూల్ %ఖఖ.ఎశీబతీబశ్రీవ.ఱఅ% తీర్చనుందని" వక్తలు అభిప్రాయపడ్డారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి పండు ముసలి వరకు ప్రభుత్వం నుంచి ఎన్నో సేవలు పొందాల్సి ఉంటుందని, వాటిని ఒకే వేదిక దగ్గర అందించడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రాంతానికి చెందిన కొందరు యువతీ యువకులు పోరస్ సిజిటన్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో యూ రూల్ పేరుతో సిటిజెన్ సర్వీస్ పోర్టల్ ను మొదలు పెట్టారు. మేక్ లైఫ్ సింపుల్ అనేది దీని ట్యాగ్ లైన్. హైదరాబాద్ గోల్కొండ హెూటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ యూరూల్ పోర్టల్ ఆవిష్కరించగా, ఇండిపెండెంట్ జర్నలిస్ట్ తులసి చందు లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొ.కె. నాగేశ్వర్ మాట్లాడుతూ.. సమాచారంతో కూడా అసమానతలు ఉన్నాయని,ప్రభుత్వం అందించే సమాచారం సంక్లిష్టంగా ఉండడంతో ,ప్రజలకు సులభమైన పద్ధతిలో ఉపయోగకరంగా లేదన్నారు.సమాచారం అందుబాటులో లేకపోవడంవల్లనే వెనుకబాటుతనం ఉందని స్పష్టం చేశారు. సమాచారం సంశ్లిష్టత వ్యవస్థలో భాగమైపోయిదన్నారు. అందుకే




యూ రూల్ సమస్యను అధిగమించి ప్రజలందరికి చేరువవ్వాలన్నారు.సమాచారం అధికారంలో ముడిపడి ఉందన్నారు. యూ రూల్ ద్వారా సమాచారం అందించి ప్రజలను ఎంపవర్ చేయొచ్చని తెలిపారు. తులసి చందు మాట్లాడుతూ, ప్రభుత్వం చేయలేని పనులను యూ రూల్ చేయాల్సి వస్తుందని తెలిపారు.యూ రూల్ తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తే చరిత్ర సృష్టిస్తుందన్నారు. యూరూల్ ఎండీ ఆదిమల్ల గోవర్ధన్ మాట్లాడుతూ...రైతులు,విద్యార్థులు,గొర్రెల కాపరులు,వితంతు మహిళలు పడుతున్న బాధలు చూసి,ఇలాంటి బాధలు పడే వారందరికీ సహాయం అందించి,వారి సమయాన్ని,డబ్బును ఆదా చేసి తక్కువ ఖర్చుతో,త్వరగా,సులభంగా ప్రభుత్వ సేవలు అందేలా,డిజిటల్ వేదికగా సమాచారం అందించి, సహకరించాలనే ఆలోచనల నుండి పుట్టిందే యూ రూల్ అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో చీఫ్ కంటెంట్ డెవలపర్ మహేష్ కొంగర, చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ రాణి గుంటికాడి, కంటెంట్ రైటర్స్ కొడిదెల సురేష్, దూడపాక నరేష్, లీగల్ అడ్వయిజర్ కట్కూరి శ్రీనివాస్, డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్ నెనావత్ మహేందర్, కోఆర్డినేటర్లు దుర్గా ప్రసాద్, వరలక్ష్మి, బాబు నాయక్, అనగండ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# నూతన సంవత్సరం నూతన ఉత్సాహాలతో విధులను నిర్వర్తించాలి

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు ను పుష్పగుచ్ఛం అందజేసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ, ఉట్నూర్ ఎఎస్పీ,

**సత్యమేవ జయతే- అదిలాబాద్** 2025 నూతన సంవత్సర సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు ను జిల్లా ఎస్పీ గౌష్ ఆలం మరియు ఉట్నూరు ఎ ఎస్పీ కాజల్ ఐపీఎస్ పూల మొక్క అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ నూతన సంవత్సరం మరింత ఉత్సాహంతో జిల్లా ప్రజలకు సేవలందించాలని తెలిపారు. ఈ సంవత్సరం ఆనందదాయకంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం జిల్లా ప్రజలకు అందిస్తూ సేవలందించాలని కోరుకున్నారు. నూతన సంవత్సరం వీరికి మరింత ఆయురారోగ్యాలు ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని పలు పెండింగ్ కేసులపై



అధికారులు ఇరువురు చర్చించారు. వీరితో పాటు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, మరియు ఆదిలాబాద్ సబ్ డివిజన్ సిబ్బంది, సైబర్ క్రైమ్ డి.ఎస్.పి హసీబిల్లా ప్రధాన న్యాయమూర్తి ను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్ ను నిషేదించండి..

### కోలా రవీందర్ ముదిరాజ్..



**సత్యమేవ జయతే, జనవరి 6, కుత్బుల్లాపూర్ ప్రతినిధి** :-హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్ ను నిషేదించాలని ప్రముఖ పర్యావరణ వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. నాణ్యత లేని ప్లాస్టిక్ ను తయారు చేస్తున్న పరిశ్రమలు, వాటిని విక్రయిస్తున్న విక్రయదారులపై సంబంధిత అధికారులు,జిహెచ్ఎంసి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, చూసి చూడనట్లు వదిలేయడం వలన హైదరాబాద్ నగరం ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లతో నిండిపోయి ప్లాస్టిక్ హైదరాబాద్ గా మారిపోతుందని ముమ్మందు ప్లాస్టిక్ కు హైదరాబాద్ అంబాసిడర్ గా మారేప్రమాదం ఉందని విచారం వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ కవర్లతో నిండిన హైదరాబాద్ ను చూస్తుంటే చాలా బాధాకరంగా ఉందన్నారు. ఫంక్షన్ హాల్స్, హెూటల్స్, దేవస్థానాల వద్ద నాణ్యత లేని ప్లాస్టిక్ కవర్లు,ఇస్తారకులు వాడడం వలన భవిష్యత్తులో మనం పర్యావరణాన్ని నాశనం చేసిన వారమవుతామని పేర్కొన్నారు.కాబట్టి నాణ్యత లేని ప్లాస్టిక్ తయారు చేస్తున్న, వాటిని విక్రాయిస్తున్న మరియు వాడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. త్వరలో జరగబోయే పలు జాతర్లలో ప్రభుత్వం లక్షలాది రూపాయల నిధులు ఖర్చు చేసి ఇక్కడికి వచ్చే భక్తుల క్షేమం కోసం పలు విభాగాల అధికారులు, సిబ్బందిని ఈ ఉత్సవాల్లో భాగస్వాములను చేయనున్నందున ఇక్కడ వాడే నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు, ఇస్తారకులు, బాటిల్స్ ఇతరత్ర ప్లాస్టిక్ వస్తువులపై నిషేదం విధించి, వాటిని విక్రయించిన,వాడిన వారిపై కఠిన చర్యలు చేపట్టి ప్లాస్టిక్ వాడకాన్ని కట్టడి చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇలా ఎక్కడికక్కడ నాణ్యత లేని ప్లాస్టిక్ ని నియంత్రించి ప్లాస్టిక్ రహిత హైదరాబాద్ గా తీర్చిదిద్దాలని కోరారు.

## ఆమె ఎమ్మెల్యే , ఆమె డాక్టర్, ఆమె గృహిణి, ఆమె ప్రజా సేవకురాలు... ఇలా ఎన్నో....

### -ఈరోజు ఆమె ఒక గురువు లా చిన్నారులకు చదువు నేర్పిన... ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**సత్యమేవ జయతే- సత్తుపల్లి** సత్తుపల్లి పట్టణం - యుపిఎస్ స్కూల్ - మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో " ప్రీ ప్రైమరీ క్లాస్ " ను ప్రారంభించి, చిన్నారులతో కలిసి ఆటపాటలో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, పాఠశాలలో చిన్నారులకు స్వయంగా పలక మీద ఏబిసిడిలు రాయించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. అనంతరం అంగన్వాడీ స్కూల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే, పాఠశాల చిన్నారుల కు మంచిగా చదువుకోవాలి అని, గురువులు చెప్పిన మాటలు, పాఠాలు నేర్చుకొని మంచి భవిష్యత్ ఏర్పారుచుకొని తల్లీ తండ్రి లకు మంచి పేరు తీసుకు రావాలి అని తెలిపారు... అనంతరం యుపిఎస్ స్కూల్ లో మధ్యాహ భోజనం ను పరిశీలించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, ఎంఈఓ, సిడిపిఓ,పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా, సారథి రెడ్డి,సూపర్ వైజర్,పాఠశాల చిన్నారులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొంటున్నారు.

# నూతన ఇ.వి (ఎలక్ట్రికల్) బస్సులను ప్రారంభించిన మంత్రులు,ఎమ్మెల్యేలు






**సత్యమేవ జయతే-హనుమకొండ**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండలోని హయగ్రీవ చారి గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ (ఇ.వి )బస్సులను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ ,రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర అటవీ,దేవదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ,శాసన సభ్యులు శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి,శ్రీ కే ఆర్ నాగరాజు,ఎంఎల్ సి శ్రీ బస్వరాజు సారయ్య ,వరంగల్ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి కడియం కావ్య,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ,కుడ చైర్మన్ శ్రీ ఇనగల వెంకట్రాం రెడ్డి ,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ సిరిసిల్ల రాజయ్య గారు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ అజీజ్ ఖాన్ ,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ మరియు రోడ్డు రవాణా సంస్థ అధికారులు,జిల్లా కలెక్టర్ లు పి.ప్రావీణ్య ,శ్రీమతి సత్యశారద , ఎన్ పి డీసీఎల్ చైర్మన్ తదితతరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వాహనాలను మంత్రులు జెండా ఊపి ప్రారంభించారు.మొత్తం 112 ఎలక్ట్రికల్ (ఇ వి)బస్సులను జిల్లాకు కేటాయించడం జరిగింది .

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 48 గంటల్లోనే అమలు చేసిన మొట్టమొదటి పథకం మహాలక్ష్మి పథకం.

గడిచిన ఏడాది కాలంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు 127 కోట్ల మహిళలు ప్రయాణాలు చేశారు.

మహిళల్లో ఉచిత బస్సు పథకం ద్వారా సామాజిక అభ్యున్నతి కలిగింది.హనుమకొండ జిల్లా కేంద్రం నుంచి 112 ఇవి బస్సులు రాష్ట్ర నలుమూలలకు నడవనున్నాయి.

ఇచ్చిన మాటలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోంది.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కదిద్దుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నాం.పదేళ్లలో కనీస మౌళిక వసతులు కల్పించడంలో విఫలం అయిన గత పాలకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తున్నారు.హనుమకొండలో మంత్రుల పర్యటన సందర్భంగా అక్కడక్కడ అడ్డంకులు సృష్టించాలని చూస్తున్నారు.మీకు ప్రజలే బుద్ధి చెప్పిన కూడా ఇంకా తత్వం మారకపోవడం సిగ్గుచేటు.మహాలక్ష్మి పథకం ద్వారా గడిచిన కాలంలో సుమారు 4500 కోట్ల పై చిలుకు ఆదాయం పొదుపు చేసుకున్న మహిళలు.సంక్రాంతి పండుగ తరువాత కొత్త రేషన్ కార్డ్ లు, పెన్షన్లు పంపిణీ,ఇందిరా రైతు భరోసా పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని తెలిపారు.

# ప్రభుత్వ భూమి కాపాడాలని కలెక్టర్ కి వినతి.

### జక్కపల్లి గ్రామం సర్వే నంబర్ 86/2 లో భూమి కొందరు ఆక్రమించాలని చూస్తున్నారు.

### CPM% నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు.



**సత్యమే జయతే న్యూస్ /నర్సాపూర్** నర్సాపూర్ మండలం జక్కపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 86/2 లో ఉన్నా ప్రభుత్వ భూమిలో కొందరు భూమి దొంగ రిజిస్ట్రేషన్ చేసుకొని కబ్జా చేయాలనీ చూస్తున్నారని సిపిఎం పార్టీ నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు. సోమవారం మెదక్ కలెక్టర్ రాహుల్ రాజా కి వినతిపత్రం అందచేసి వారు మాట్లాడుతూ గతంలో గిరిజనుడు సోమ్లాకు దండి మల్లయ్య తన పేరు మీద ఉన్నా భూమి 2.20 గుంటల భూమి అమ్మడం జరిగింది. కానీ మల్లయ్య మరణించిన తర్వాత తన భార్య లక్ష్మి పేరుపై పౌతి చేయింది వారి కుమారులు కబ్జాలో లేని భూమి ప్రభుత్వం కేటాయించిన ఐకేపీ కొనుగోలు కేంద్రంను హైదరాబాద్ కు చెందిన వ్యక్తికి అమ్మడం జరిగిందన్నారు. ఇటీ విషయంలో గ్రామంలో సందర్శించడానికి వచ్చిన కలెక్టర్ రాహుల్ రాజా కు వివరించడంతో స్థానిక ఆర్డీవో ను విచారించి ప్రభుత్వ భూమి కాపాడాలని అదేశించారు. గిరిజనులు కొనుగోలు చేసిన భూమిలో 1971 నుండి నేటి వరకు కాస్తులో ఉన్నారని, కానీ వారికీ భూమి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాల్సినవారు మరికొందరికి లేని కాస్తులో లేని భూమి ఉందని ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్ చేయడం సరైనదికదాని గుర్తుచేశారు. ఇప్పటికే ఇదే సర్వే నంబర్ లో మాడల్ స్కూల్ ఉన్నదాని, ప్రభుత్వం నూతనంగా ఇంటిగ్రెటేట్ స్కూల్ మంజూరు చేసారని వెంటనే ప్రభుత్వం గ్రామంలో సరైన విచారణ జరపాలని న్యాయబదంగా ప్రభుత్వ భూమి కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారని కలెక్టర్ కి వివరించడం జరిగిందన్నారు. ఈ సమస్య వెంటనే పరిష్కారం చేయాలనీ ఆర్డిఓ మాట్లాడిన్నట్లు తెలిపారు. ఇటీ భూమి వ్యవహారంలో కాపాడాలని చూస్తున్న గ్రామస్థులపై అక్రమంగా కోర్టు నోటీసులు పంపిస్తు భయబ్రాంతులకు గురించేస్తున్నారు. కావున వెంటనే ప్రభుత్వ అధికారులు సర్వే నిర్వహించి ప్రభుత్వం స్వాదిన్నంచేసుకోవాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాంచంద్రయ్య, శ్రీనివాస్ గౌడ్, చంద్రయ్య, సంఘాగౌడ్, విట్టల్ నాయక్, థార్యా నాయక్, రాజు గౌడ్, రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన 108 అంబులెన్స్ ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




**సత్యమేవ జయతే నారాయణఖేడ్ నియోజకవర్గం**సిర్గాపూర్ మండల మరియు కేంద్ర పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఈరోజు నూతన 108 అంబులెన్స్ ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రి ఆవరణలో మొత్తం చుట్టూ తిరిగి మరియు రోగుల రూమ్ లోకి వెళ్లి వారి ఆరోగ్యం క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మా కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యం పట్ల ఎంతో శ్రద్ధతో ప్రతి ఒక్క పేదవాడికి మంచి వైద్యం అందించాలని ఒక గొప్ప సంకల్పంతో మా ప్రభుత్వం ముందుకెళుతుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రి వైద్యులకు మరియు సిబ్బందులకు గ్రామాల నుండి అమాయకమైన ప్రజలు ఆసుపత్రికి వస్తా ఉంటారు కావున వారిని మీరు వాడిని ప్రేమతో పలకరించి వారికి సరైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వారికి సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు యాదవ రెడ్డి మాజీ సర్పంచ్,మహేశ్వర్ సెట్,సల్మాన్, జ్ఞానేశ్వర్, విఠల్ రావు,పీరప్ప మాజీ ఎంపీటీసీ, శభాష్, సాయిలు, లక్ష్మయ్య, అనంత్ రెడ్డి,శుభాష్,జైరాజ్,తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకుంటే సమ్మెకు సిద్ధం

### పెరిగిన వేతనం కార్మికులందరికీ అమలు చేయాలి



**సత్యమేవ జయతే -సంగారెడ్డి**మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని పెరిగిన వేతనం కార్మికులందరికీ అమలు చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని ఈరోజు సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో రవీందర్ రెడ్డి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగాసీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్ ఢ్ ఫే, తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలని, రెండవ పిఆర్సి లో కనీస వేతనం రూ.26,000/- లుగా నిర్ణయించాలని, ఆలోపు ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లుగా రూ.21,000/- ల వేతనం అమలు చేయాలని, కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసి ఈఎస్ఐ పీఎఫ్ లలో జరుగుతున్న అవకతవకలను నివారించాలని, కార్మికులందరికీ వారాంతపు సెలవులను మరియు లేబర్ డిపార్ట్మెంట్ ప్రతిపాదించిన జాతీయ సెలవులన్నింటిని కార్మికులందరికీ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కొత్త కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు అమలు చేసి క్రమం తప్పకుండా ప్రతి నెల ఇవ్వాలని, కార్మికుల వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి వారసులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం చెయ్యకపోతే నిరవధిక సమ్మె నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ యూనియన్ నాయకులు రాజు కృష్ణ సంగమేశ్వర్ ఆంజనేయులు రవి జనార్ధన్ గోవర్ధన్ సాయిలు తదితరులు పాల్గొన్నారు

# మానవ మనుగడ కోసం పశు సంపద పెంచాలి

# నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు



**సత్యమేవ జయతేబినారాయణఖేడ్ నియోజకవర్గం**మానవ మనుగడకు పాలు చాలా ముఖ్యం జనాభా పెరుగుతుంది.. కానీ పశు సంపద తగ్గుతుంది. దీని వల్ల మనకు నాణ్యమైన పాలు దొరకడంలేదు. దీని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి.అందుకే ప్రతి వ్యవసాయ రైతు పంటకు తోడు ఒక పాడి పశువు పెంచుకోవాలని మాజీ శాసన సభ్యులు భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు జిల్లా పశు ఘణాభివృద్ధి సంస ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో కల్హెర్ మండలం ఖానాపూర్ (కే)గ్రామంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిభిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా రైతులతో పాడి పశువుల వల్ల కలిగే ప్రయోజనాల గురుంచి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్హెర్ మండలం పశువైద్యాధికారి డాక్టర్ గీతా. గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కా రెడ్డి. వి. ఏ.జగదీష్. ఓస్ నారాయణ. గోపాల మిత్రలు ఏస్ సంతోష్. జి. శ్రీనివాస్. జి.సాయిలు. ఏ. సాయిలు.సి.హెచ్. మల్లేశం.మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

### నూతన ఫార్మేషన్ రోడ్డు ను శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని కాంజీపూర్ రోడ్డు వయ వెంకటేశ్వర దేవాలయం దగ్గర నుండి నారాయణఖేడ్ బస్సు డిపో కార్యాలయం నిజాంపేట్ రొడ్డును కలిపే బైపాస్ రోడ్డు ను శంకుస్థాపన చేసిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వలన నారాయణఖేడ్ పట్టణం మరింత అభివృద్ధి చెందుతుంది మరియు ఈ రోడ్డు నిర్మాణం వలన నారాయణఖేడ్ పట్టణంలో చాలావరకు ట్రాఫిక్ సమస్య లేకుండా మరియు ప్రయాణికులకు కూడా ఏలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఉంటాయి అని ప్రజలకు కూడా ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం సులభవంతం అయితుందని ఎమ్మెల్యే గారు అన్నారు అలాగే నారాయణఖేడ్ పట్టణంలో గత కొద్ది రోజుల క్రితమే %ఖ×ఖీణజ% ద్వారా 20 కోట్ల నిధులతో డ్రైనేజీ కాలువలు మరియు సిసి రోడ్ల నిర్మాణ కోసం శంకుస్థాపన చేసి పనులను కూడా ప్రారంభించడం జరిగిందని వారు అన్నారు మరియు ఈ రోడ్డు కొరకు భూమిని ఇచ్చినందుకు రైతులకు మరియు ఈ ప్రాంత ప్రజలకు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే గారు అన్నారు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి జరిగేలా కృషి చేసి తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గారు అన్నారు అనంతరం ఎమ్మెల్యే గారు కోసం భూమిని ఇచ్చిన రైతులను ఎమ్మెల్యే గారు శాలువాతో సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప షెట్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మరియు హనుమా%శీ%డ్లు,రాజేష్ చౌహాన్,రామకృష్ణ, వివేకానంద,సద్దాం,సయ్యద్,నర్సింలు, మరియు తాహెర్ మండలాధ్యక్షులు, రమేష్ చౌహాన్,పండరి రెడ్డి,ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసీలు,బొడ్డు అంజయ్య,జీవన్,మేకల శ్రీనివాస్,అవుసలి విఠల్,మొగులయ్య,మహేష్, బమ్మయ్య, శెట్టి శంకర్,దారం శేకర్, వీర్ శెట్టి,మరియు నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## నామకరణ మాసంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సత్యమేవ జయతే-కల్హేర్** కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన సాయిరాం గారి మనుమని నామకరణ మహొత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారుని ఆశీర్వదించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి,వారితోపాటు మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, నాయకులు మోహన్ సాగర్, చంద్రప్ప స్వామి, సాయిలు, లక్ష్మణ్ సాగర్, దాడే ఎల్లయ్య,సెక్రెటరీ పవన్, రిటైర్డ్ హెచ్ఎం అంజయ్య సార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గేమ్ చేంజర్ ఈవెంట్ కు వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదం.

## -ఇద్దరు యువకులు మృతి




**సత్యమేవ జయతే-కాకినాడ (ఆంధ్ర ప్రదేశ్)కాకినాడ జిల్లా జనవరి 05** 'గేమ్ చేంజర్' సినిమా వేడుకకు వెళ్లివస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. పోలీసుల కథనం ప్రకారం.. కాకినాడ జిల్లా గైగోలు పాడుకు చెందిన అరవ మణికంఠ (23), తోకాడ చరణ్ (22) రాజమహేంద్ర వరంలోని వేమగిరిలో జరిగిన రామ్ చరణ్ సినిమా 'గేమ్ చేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం బైక్పై వచ్చారు. అయితే, అక్కడ జనం ఎక్కువగా ఉండటం తో తిరిగి కాకినాడ బయలు దేరారు. ఈ క్రమంలో రాత్రి 9.30 గంటల సమయంలో వడిశలేరులో ఎదురుగా వచ్చిన వ్యాన్ వారి బైకును బలంగా ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ వెంటనే 108 వాహనంలో పెద్దాపురం ఆసుపత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే వారు మృతి చెందినట్టు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు....

### ఈనెల 8వ తేదీన సంగారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ దివ్యాంగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు

సత్యమేవ జయతే-సంగారెడ్డి 08/01/2025 రోజున జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం మరియు మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో దివ్యాంగ నిరుద్యోగులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నాము. ఈ జాబ్ మేళాలో లిస్టార్ బజార్, ఆక్సెంచర్, బిగ్ బాస్కెట్, అమెజాన్, ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయి అని జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి గారు తెలియజేశారు కావున ఆసక్తిగల నిరుద్యోగ యువతీ యువకులు తగు సర్టిఫికెట్స్, ఫొటోస్ తో హాజరుకావాలని కోరుచున్నారు.

వివరములకు సంప్రదించండి :

08455-271010 7386538046.

### జనగామ జిల్లాలో నిర్వహించిన 50 వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర కబడ్డీ పోటీలలో ప్రతి మన కనబరిచిన అక్షయ్



**సత్యమేవ జయతే- సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా నుంచి ప్రతినిత్యం వహించి రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభను కనబరిచిన అక్షయ్ ఈనెల 8 నుంచి 11 వరకు హరిద్వార్, ఉత్తరాఖండ్, లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యరు వారికి జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, అధ్యక్షులు ముక్తార్ జానీ, ఆర్గనైజ్ సెక్రెటరీ శివయ్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కమిటీ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు, మరియు ఇండియా కోచ్ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

## అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన పాపన్నపేట హెడ్ కానిస్టేబుల్ వీరప్ప కుటుంబాన్ని పరామర్శించిన తోటి 92బ్యాచ్ పోలీస్ మిత్రులు.



**రేగోడు సత్యమేవ జయతే / :రేగోడు:** పాపన్నపేట పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న విరప్ప, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన తెలిసిందే అయితే 1992 బ్యాచ్ చెందిన ఆయన తోటి పోలీస్ మిత్రులు , రాములు, రఘునాథ్ సింగ్, రవీందర్ రెడ్డి, సికిందర్, రవి పోలీసులు సోమవారం విరప్ప కుటుంబీకులను పరామర్శించి వారికి తోచిన ఆర్థిక సహాయాన్ని వీరప్ప కుటుంబానికి అందజేశారు. అనారోగ్యంతో మృతి చెందిన వీరప్ప కు ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేసేందుకు తాము వెన్నంటే ఉంటామని తోటి పోలీసు మిత్రులు అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం ఎస్బి హెడ్ కానిస్టేబుల్ రాములు, రఘునాథ్ సింగ్, సిద్దిపేట హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి, మరియు హెడ్ కానిస్టేబుల్ సికిందర్, రవి, వీరప్ప కుటుంబీకులు పాల్గొన్నారు..

### సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయాలి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏవో పరమేష్ సార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్



**సత్యమేవ జయతే – సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా: గత 28 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఒప్పంద ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయాలని ఉద్యోగులకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏవో పరమేష్ సార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ సుమారు 18 సంవత్సరాల నుండి సమగ్ర శిక్ష ఉద్యోగులు 19600 మంది పాఠశాల విద్య మెరుగు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం వీరి సమస్యలు పరిష్కారం చేయకపోవడంతో ఆనాడు సమ్మె చేస్తున్న వీరి దగ్గరకు వచ్చి ఆనాటి పిసిసి అధ్యక్షులు నేటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే వీరి సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటుతున్న వీరి సమస్యలు పరిష్కారం చేయకపోవడం సరైంది కాదన్నారు. గత 28 రోజులుగా శాంతియుత సమ్మె చేస్తున్న కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కేజీబీవీ యు ఆర్ ఎస్ పాఠశాల సిబ్బంది సమ్మెలో ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌ తున్నారని, విద్యార్థులకు వార్షిక పరీక్షలు సమీపిస్తున్నాయని తక్షణమే ప్రభుత్వం వీరి సమస్యలను పరిష్కారానికి చొరవ చూపి విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయుటకు సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. 24 గంటలు కష్టపడి పని చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని 10 లక్షల ఆరోగ్య మరియు జీవిత బీమా కల్పించాలన్నారు. వీరంతా ఉన్నత చదువులు చదివి చాలీచాలని జీతాలతో సంవత్సరాలకు కొద్దికాలం వెల్లదీస్తున్నారని దాదాపు పేద వర్గాలకు చెందిన వారే ఈ విభాగాలలో పనిచేస్తున్నారని వారికి న్యాయం చేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను ప్రభుత్వం అందించాలన్నారు. ఇంతవరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేదని ముఖ్యమంత్రి విద్యాశాఖను చూస్తున్నారని అయినా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయడంలో తాత్సల్యం తగదు అన్నారు. ప్రభుత్వాలు మారిన పాలకుల బుద్ధి మారడం లేదని అధికారం రాకముందు ఒక మాట అధికారం వచ్చాక మరొక మాట మార్చడం ఊసరవెల్లి రంగులను మార్చినట్లు తలపిస్తుంది అన్నారు. సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా పరిరక్షణకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం పలు డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అధికారి ఏవో పరమేశ్వర్ సార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ నాయకులు, హరీష్ ,లక్ష్మి, ప్రసన్న, అర్చన, కవిత ,తదితరులు పాల్గొన్నారు.

## జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో చైనా మంజా నిషేదం

**నిబంధనలకు విరుద్ధంగా చ్కెనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు.**

**-జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు,**



**సత్యమేవ జయతే -జోగులాంబ గద్వాల్** జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో చైనా మాంజ పై నిషేధం విధించారు జిల్లా లో ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని లిజిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఒక ప్రకటనతో తెలిపారు.

రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, న్కెలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చ్కెనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారడం తో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని , చ్కెనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు.

## కైసర్‌నగర్ లో మౌలిక సదుపాయాలపై ప్రతినిధుల పోరాటం..

**రోడ్లు, డ్రైనేజ్, మరియు ఇతర సమస్యలపై ప్రజావాణిలో గళమెత్తిన ఆకుల సతీష్ బృందం.**



**సత్యమేవ జయతే, జనవరి 6, కుత్బుల్లాపూర్ ప్రతినిధి :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్ పరిధి కైసర్ నగర్ లో పలు మౌలిక సదుపాయాల కల్పనపై సోమవారం గాజులరామారం మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో నియోజకవర్గ బిజెపి నాయకులు, సామాజికవేత్త ఆకుల సతీష్ మరియు వారి బృందం గళమెత్తారు. కైసర్ నగర్ ప్రాంత ప్రజలు మౌలిక సదుపాయాల లోపంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్లు, డ్రైనేజ్, నీటి సరఫరా, స్మశాన వాటిక, వీధి లైట్లు, మరియు విద్యుత్ వంటి ప్రధానమైన సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారన్నారు.

ప్రధాన సమస్యలు:రోడ్లు : ప్రస్తుత రోడ్లు గుంతలతో నిండిపోవడంతో, వాహనదారులు మరియు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త దారుల నిర్మాణం మరియు పాత రోడ్ల మరమ్మతు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డ్రైనేజ్ : డ్రైనేజ్ వ్యవస్థ అపరిష్కృతంగా ఉండటంతో, వర్షాకాలంలో నీటి నిల్వలు మరియు కాలుష్యం పెరుగుతోంది. దానికి తోడు డ్రైనేజ్ పైపుల మరమ్మతులు మరియు విస్తరణ అవసరమని సూచించారు.

స్మశాన వాటిక: ప్రజల అవసరాలకు తగ్గట్టుగా స్మశానవాటిక స్థలాన్ని అభివృద్ధి చేసి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.నీటి సరఫరా : తాగునీటి సరఫరాలోని అంతరాయాలను అధిగమించి, నిరంతర నీటి సరఫరా కల్పించాలన్నారు.వీధి లైట్లు మరియు విద్యుత్ సమస్యలు: రాత్రివేళల్లో ప్రజలకు భద్రత కల్పించేందుకు అధునాతన ఎల్ఈడి వీధి లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

పై సమస్యలపై ప్రజావాణిలో మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు.

## వికారాబాద్ జిల్లాలో విషాదం.. వైద్యం అందక పసికందు మృతి

**సత్యమేవ జయతే – వికారాబాద్** ప్రాణాలు పోసే వైద్య వృత్తికి చెడ్డ పేరు తీసుకొచ్చేలా ఓ డాక్టర్ ప్రవర్తించాడు. దీంతో చిన్నారి మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే..వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం మాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిక్షపతి, స్వప్నలకు గత సంవత్సరం క్రితం వివాహం జరిగింది. బిక్షపత్తి ప్రైవేటు పని చేయగా, స్వప్న ఓ ప్రభుత్వదవాఖానలో నర్సుగా పని చేస్తుంది. కాగా, గత 4 రోజుల క్రితం ప్రసవం కోసం స్వప్న వికారాబాద్ ప్రభుత్వ దవాఖానలో చేరింది.పరీక్షించిన వైద్యులు ఆపరేషన్ చేయగా బాబు జన్మించాడు. బాబు ఆరోగ్యంగా ఉన్నాడని తల్లిదండ్రులకు అప్పగించారు. గత మూడు రోజులుగా ఆరోగ్యంగా ఉండటం చూసి తల్లిదండ్రుల ఆనందం ఆకాశానంటాయి. ఆదివారం రాత్రి విధులు నిర్వహించిన డాక్టర్ అశోక్‌కుమార్ బాబును పరీక్షించి బాగానే ఉన్నాడని చెప్పినట్లు తల్లిదండ్రులు తెలిపారు. అయితే అర్ధరాత్రి 1 గంటల సమయంలో బాబుకు ఎక్కిళ్లు రావడంతో తల్లిదండ్రులు భయాందోళనకు గురయ్యారు. విధుల్లో ఉన్న డాక్టర్ అందుబాటులో లేదు. ఫోన్ చేస్తే



వస్తున్నానని చెప్పి రాలేదు.దవాఖానలో ఉన్న వైద్యసిబ్బంది ఎంత ప్రయత్నం చేసినా ఫలితం లేక పోయింది. దాదాపు మూడు గంటల పాటు ప్రయత్నించిన వైద్య సిబ్బంది శ్రమ వృథా అయిపోయింది. 4:30 గంటల ప్రాంతంలో విధుల్లో ఉన్న డాక్టర్ వచ్చి చూడగా బాలుడు ఉలుకు పలుకు లేకుండా పోయాడు. దీంతో బాలుడు మృతి చెందాడని వైద్యులు తల్లిదండ్రులకు చెప్పాడు. అక్కడి నుండి బాబుని ఓ ప్రైవేటు దవాఖానకు తీసుకెళ్తే అర గంట ముందు చనిపోయాడని బాధితులు తెలిపారు. నిర్లక్ష్యం వహించిన డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమయానికి డాక్టర్ వచ్చి ఉంటే బాబు బతికేవాడని.. డాక్టర్ నిర్లక్ష్యం వల్లే మా బాబు చనిపోయాడని తల్లితదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహించిన డాక్టర్ అశోక్‌కుమార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వికారాబాద్ దవాఖానకు సీఐ భీమ్‌కుమార్, డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డిలు చేరుకొని వివరాలు సేకరించారు. ఈ విషయంపై దవాఖాన సూపరింటెంటెంట్ స్పందిస్తూ..బాబు చనిపోయిన విషయం వాస్తవమే. జిల్లా వైద్యాధికారులకు సమాచారం అందజేశాం. వారి దేశాల మేరకు డాక్టర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు.

## రక్తదానం చేస్తున్న రక్తదాతలకు ప్రత్యేక ధన్యవాదాలు

**-ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**




**సత్యమేవ జయతే / నారాయణఖేడ్:** ప్రాణాపాయంలో ఉన్న రోగులకు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడుతున్న రక్తదానం సొసైటీలకు, రక్త దాతలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన హాస్పిటల్ డెవలప్ మెంట్ సొసైటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆసుపత్రిలో వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు, మందులు, ఆసుపత్రిలో అవసరమయ్యే పరికరాలను, తదితర సమస్యలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదివారం రాత్రి ప్రసవానికి వచ్చిన గర్భిణికు డాక్టర్ లేరని వెనక్కి పంపించారనే సమాచారం వచ్చిందని, గైనకాలజిస్ట్ అందుబాటులో లేకుంటే నర్సులు ఎందుకు వైద్యం అందించలేరని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూడాలని, ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎమ్మెల్యే నిధుల ద్వారా ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేస్తానని, తన సొంత డబ్బులతో 5000 లీటర్ల రెండు వాటర్ ట్యాంకులు అందజేస్తామన్నారు. ఆసుపత్రి సొసైటీకు సభ్యులు ఉన్న వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్ వివేకానంద కలిసి బెడ్ లాకర్లు అందించాలని, లైన్స్ క్లబ్ సభ్యులు వీల్ చైర్లు అందజేయాలన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో నూతన నిధులతో ఆసుపత్రికి 50 పడకలు, జనరేటర్, ఆసుపత్రి అవరణలో సిసి రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. ఆసుపత్రి గేటు వద్ద చెత్త వేయకుండా చూడాలని మున్సిపల్ కమీషనర్ కు ఆదేశించారు. గేట్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేసి చెత్త వేసిన వారికి జరిమానా విధించాలన్నారు. అత్యధికంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. కుటుంబ నియంత్రణ చేయించుకోవాలని అత్యధికంగా ప్రజలకు అవగాహన కల్పించి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించిన సిబ్బందికి తన వంతు ప్రత్యేక బహుమతి అందిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో మాట్లాడి డాక్టర్ల నియామకంతో పాటు సిబ్బందికి అన్ని సౌకర్యాలతో కూడిన క్వాటర్స్, బ్లడ్ బ్యాంక్ ను మంజూరు చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్, కమిషనర్ జగ్జీవన్, ఆర్డీఓ అశోక చక్రవర్తి, కౌన్సిలర్ వివేకానంద, లైన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకటరావు, కమిటీ సభ్యులు తాహెర్ అలీ, జ్యోతి, ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి డౌన్,డౌన్ నినాదాలతో దద్దరిల్లిన గద్వాల్.....

**- హనుమంత్ నాయుడు ఆధ్వర్యంలో అర్.ఎస్.పి టీమ్**

**చింతరేవుల ముని మౌర్య**

**బిఆర్ఎస్ నాయకులు**

**- తెలంగాణ రైతంగం ఈ ప్రభుత్వ ద్రోహిని క్షమించారు...**

**- వరంగల్ డిక్లరేషన్ లో రైతులకు ఇచ్చిన హామీ అమలు చేయాలి....**

**రైతులుతో కలిసి,రోడ్డు పై కూర్చొని నిరసన తెలిపిన జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**బాసు హనుమంతు నాయుడు**



**సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్** రేవంత్ రెడ్డి వరంగల్ వేదికగా రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రైతు భరోసా రూ.15,000/- రెండు లక్షల రుణమాఫీ, వరి ధాన్యానికి క్వింటాకు 500 బోనస్ ఇవ్వాలని బాసు హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు..బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్ నందు రైతులతో కలిసి,ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి,సీఎం డౌన్,డౌన్,ప్లకార్డులతో నిరసన తెలిపారు...ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ....రైతుబంధు కింద ఇచ్చే పెట్టుబడి సహాయాన్ని పెంచుతామని,రైతు భరోసా కింద ఏటా ఎకరానికి 15,000 ఇస్తామని ఆశలు పెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది అని గుర్తు చేశారు...రైతు భరోసా కింద ఎకరానికి ప్రతి సీజన్లో 7,500 చొప్పున ఇస్తామని చెప్పి 6,000 లే ఇస్తామని అనడం సిగ్గు అనిపించలేదా రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు...?కేసీఆర్ గారి మానస పుత్రిక,ప్రపంచమే మెచ్చిన రైతుబంధు స్ఫూర్తికి వ్యతిరేకంగా ఈరోజు క్యాబినెట్ నిర్ణయాలు తీసుకుంది అని అన్నారు...వాన కాలంలో ఎగ్గొట్టిన రైతు భరోసాను కూడా యాసంగితో పాటు కలిపి ఎకరానికి 15,000 చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు... బోనస్ ఇస్తామన్న హామీ ఉత్త బోగస్ గానే మిగిలిపోయింది అని అన్నారు..నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ కాంగ్రెస్ కు తగిన సమయంలో బుద్ధి చెప్తామని అని అన్నారు...ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోనేష్,అంగడి బసవరాజ్,శేఖర్ నాయుడు,శ్రీ రాములు,గంజిపేట రాజు,తిరుమలేష్, ఎస్.రాము నాయుడు,ముని మౌర్య,ఎండి.మాజ్,దరూర్ వెంకటేష్ నాయుడు,మాజీ సర్పంచ్ సామేలు,అబ్రహం,తిమ్మప్ప గౌడ్,ఆటో ముక్బాల్,మల్లాపురం రవి,బాసు గోపాల్,కంగారు తిమ్మప్ప,రవి నాయుడు,నాగరాజు, వీరేష్,నక్క రవి, పరుషరాముడు,బాసు నాయుడు,లోకేష్,నల్లగట్ల రాముడు,శ్రీనివాసులు,ఆంజనేయులు,కృష్ణ,అనిల్,కామేష్ మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలి

### కాంట్రాక్ట్ ఉద్యోగుల అన్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

### రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడాలి

### కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్



**సత్యమేవ జయతే - సంగారెడ్డి బ్యూరో :** కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె కెవిపిఎస్ సంపూర్ణ మద్దతుసమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడాలని డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా బృందం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యా శాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెకు సంఘీభావ మద్దతు తెలిపినారు

ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు గత 31 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 వెల మంది సమ్మె చేస్తున్న ప్రభుత్వం మాత్రం పట్టినట్టుగా వివరిస్తుందని అన్నారు కాంట్రాక్టు ఉద్యోగులపట్ల నిర్లక్ష్య వైఖరి విడాలని వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఉద్యోగులు అడుగుతున్న డిమాండ్లు వంతమ్మ కోరికలు కావని గత 20 ఏళ్ల నుండి పనిచేస్తున్నారు. కాబట్టి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు పర్మినెంట్ చేసేవరకు పే స్కేల్ ఇవ్వాలని ప్రమాద బీమా 10 లక్షలు ఆరోగ్య బీమా 10 లక్షలు పదవి విరమణ 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్లు న్యాయమైనవే అన్నారు ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడితేనే డిమాండ్లు నెరవేర్తాయని అందుకు సిద్ధపడి పోరాటం చేయాలని అన్నారు ఉద్యోగుల పోరాటానికి కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు శివకుమార్ జిల్లా సహాయ కార్యదర్శులు ప్రవీణ్, రాజు జిల్లా కమిటీ సభ్యులు నరేష్ సుధాకర్ శ్రీకాంత్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం సిఐటియు జిల్లా నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు..

## సాఫ్ట్‌వేర్ దంపతుల ఆత్మహత్య



**సత్యమేవ జయతే - సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. సాఫ్ట్‌వేర్ దంపతులు ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. సందీప్, కీర్తి అనే దంపతులు కుటుంబ కలహాలతో విరక్తి చెంది బలవన్మరణానికి పాల్పడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వీరికి ఒక పాప, ఒక బాబు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సి.సి రోడ్ పనులను పరిశీలించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**సత్యమేవ జయతే , జనవరి 6, కుత్బుల్లాపూర్ ప్రతినిధి:-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రాజీవ్ గాంధీ నగర్ లో సుమారు కోటి రూపాయల వ్యయంతో చేపడుతున్న సి.సి రోడ్ పనులను సోమవారం నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.నిబంధనల ప్రకారం విస్తరణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా రాజీవ్ గాంధీనగర్ బస్తి వాసులు మరియు వివిధ కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ క్రిష్ణా రెడ్డి, సాయి రాజ్, కొలన్ జీవన్ రెడ్డి, విష్ణు, కొలన్ బాల్ రెడ్డి, శరత్, మహేందర్, శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు మరియు ఎన్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి...

### యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు....

### శ్రీ బి పుష్పన్ కుమార్ డి.ఎస్.పి

### రాష్ట్ర ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో.....

### యువత మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు బానిస కావద్దని రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డిఎస్పి శ్రీ బి పుష్పన్ కుమార్




**సత్యమేవ జయతే / సంగారెడ్డి బ్యూరో :**విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పటాన్చెరువు లో జరిగిన మాదకద్రవ్యాల అవగాహన సదస్సు పై ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో డిఎస్పి మరియు నాలుగు జిల్లాల బాధ్యులు గారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుమారు 11 కోట్ల యువత మాదక ద్రవ్యాలకు మత్తుమందులకు బానిస అయినట్టుగా లెక్కలు చూపిస్తున్నాయని అదేవిధంగా పొరుగు రాష్ట్రాల నుండి ఇతర దేశాల నుండి మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు ట్రాన్స్పోర్ట్ అవుతున్నాయని వాటిని నిరోధించాల్సినటువంటి అవసరం ఉందని ,నేటి యువత క్షనికావేశాలకు లోబడి, ఒత్తిడిని దూరం చేసుకోవడం కోసమో లేదా జల్సాలకు అలవాటు పడి మరియు స్నేహితుల ప్రభావం వల్ల మత్తుమందులకు అలవాటు పడి వారి శారీరకంగా మానసికంగా రుగ్మతలకు లోనై భవిష్యత్తును అంధకారంలోకి తీసుకెళుతున్నారని నేటి యువత కాబోయే భావి భారత పౌరులని ఇలాంటి యువతనే మత్తుపదార్థాలకు బానిసై శారీరకంగా మానసికంగా ఇబ్బందులకు గురైతే దేశ భవిష్యత్తు చెడిపోతుందని కాబట్టి యువత ముఖ్యంగా కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని అందమైన భవిష్యత్తును చెడగొట్టుకోవద్దని, అదేవిధంగా ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినట్లు కొనినట్లు తెలిసిన తొందరగా స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని సూచించారు. స్థానిక ఇన్స్పెక్టర్ శ్రీ వినాయక రెడ్డి గారు మాట్లాడుతూ శరీరంలో ఆరోగ్యకరమైన శరీరంలో ఆరోగ్యకరమైన ఆలోచనలు ఉంటాయని దానికోసం మన ఆరోగ్య విషయంలోపల చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, మద్యం మాదకద్రవ్యాలు వాడడం వల్ల శారీరక పట్టుత్వం కోల్పోతారని అదేవిధంగా మానసిక పరిపక్వత కోల్పోతారని తద్వారా వారు జీవితంలో సమాజానికి పనికిరాని వ్యక్తులుగా మారతారని దానివల్ల వారి యొక్క భవిష్యత్తును అంధకారంలోకి తీసుకెళ్తుందని సూచించారు. అంతేకాకుండా ఈనాటి యువత సమాజంలో వేలునుకొని పోయిన మూఢనమ్మకాలు కావచ్చు లేదా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పెంచుకోవాలని ముఖ్యంగా యువత డ్రైవింగ్లో జాగ్రత్తగా ఉంటూ వారి యొక్క జీవితాలు రక్షించుకోవాలని మరియు ప్రతి ఒక్క విద్యార్థి చదువు పై దృష్టి ఉంచి దేశానికి కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

మరో అతిథి శ్రీ బి రామ్ నాయక్ ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు అలవాటు చేసుకోవడం వల్ల యువత అనేక రకాలైన నేరాలకు పాల్పడుతున్నారని వారి యొక్క జీవితాలను జైలు పాలు చేసుకుంటున్నారని దానివల్ల రాబోయే ఉద్యోగ అవకాశాలను కూడా కోల్పోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ యువత నాలుగు గోడల మధ్య చదువుకున్న విజ్ఞానమే కాకుండా సామాజిక స్పృహను కూడా కలిగి ఉండాలని అన్ని దురవులవాట్లకు దూరంగా ఉన్నప్పుడే ఒక మంచి మూర్తిమత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దబడతారని సూచించారు. ఈ కార్యక్రమము కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగము నుండి నిర్వహించగా సీనియర్ అధ్యాపకులు శ్రీమతి ఎం ప్రవీణ గారు డాక్టర్ పూనంకుమారి డాక్టర్ శివదీప్తి డాక్టర్ కరుణకుమారి డాక్టర్ పి సుజాత డాక్టర్ జె విమల షరీఫ్ మియా మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఏ వెంకటేశం గారు మరియు డాక్టర్ బి కరుణకుమారి గార్లు సమావేశాన్ని నిర్వహించి చివరగా వచ్చిన అతిథులను ఘనంగా సన్మానించారు.

## నేడు మాల మహానాడు జిల్లా కమిటీ సమావేశం ..



**సత్యమేవ జయతే - సంగారెడ్డి** ఈ రోజు సంగారెడ్డి అంబేద్కర్ భవన్లో మాల మహానాడు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. అదే విధంగ సమాజం గురుంచి మరియు జరుగుతున్న పరిణామాల గురుంచి మొదలగు వ్యవస్థ గురుంచి విషయాలు చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు అందోల్ మల్లేశం, సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్, జహీరాబాద్, నారాయణఖేడ్, పటాన్చెరు, అందోల్ డివిజన్ అధ్యక్షులు, ఆకాష్, మనీ , కర్ణాకర్ , జిల్లా కార్యదర్శిలు గోపాల్, లక్ష్మణ్, సురేష్ మరియు పెద్దలు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతలకు చేసిన దగపై నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మండిపడ్డారు.

### రైతులను మోసం చేసిన ముఖ్యమంత్రి అంటూ.



**సత్యమేవ జయతే /న్యూస్ నర్సాపూర్** రైతు భరోసా 15 వేలు.ఇస్తామని. ఇప్పుడు 12 వెలు అనడంరైతుభరోసా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతలకు చేసిన దగాపై నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితాలక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో నర్సాపూర్ చౌరస్తా లో బీఆర్ఎస్ శ్రేణులతో నిరసన చేయడం జరిగిందిఏటా రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామని ఏడాది పాటు ఊరించి ఊరించి చివరికి 12 వేలే ఇస్తామని ఉసురు తీసిన ముఖ్యమంత్రి మోసానికి నిరసనగా రైతు డిక్లరేషన్ కాపీకి, గ్యారెంటీ కార్డులకు గొయ్యి తీసి బొందపెట్టే కార్యక్రమంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి తో పాటుగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు%ొ%.. మోసం చేయడం అన్న సునీత లక్ష్మారెడ్డి.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**సత్యమేవ జయతే-కుత్బుల్లాపూర్** నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 1288 డివిజన్ చింతల్ వాసులు కె .నర్సమ్మ గారు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు వెంటనే స్పందించి గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,00,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,00,000/- ( రెండు లక్షల రూపాయలు ) సీఎంఆర్ఎఫ్- ఎల్ ఓ సి మంజూరి పత్రాలను శ్రీనివాస్ మామిడి కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, కోమటిరెడ్డి లక్ష్మి రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం లో సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందించాలి ...

### రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలి....

### మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి..



**సత్యమేవ జయతే- మంగపేట** సోమవారం రోజునా మంగపేట మండల రాజుపేట గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల ముఖర్జీ గారి ఇంటి వద్ద గ్రామ అధ్యక్షులు పొట్రూ సమ్మయ్య గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమిక్ష సమావేశంలో భాగంగా మంత్రివర్యులు సీతక్క గారి ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ గారి సూచనల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అఖినేపల్లి మల్లారం నుండి చుంచుపల్లి గ్రామం లోని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీని మరింతా ముందుకు తీసుకెళ్లి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలనీ అదేశం అందుకు కానీ మండల టీసీ పరిధి లోని క్లస్టర్ల వారిగా ఒక్కో క్లస్టర్ కు ఆరు నుండి ఎనిమిది మంది వరకు ఇంచార్జి లను నియమించిన మంగపేట మండల కాంగ్రెస్ నాయకులు....

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కోసం ముందుకు తీసుకువెళ్లాలి అందుకోసం ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ సైనికుల్లా పని చేయాలనీ సూచించారు అదే విధంగా ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా పాలన అభివృద్ధి పనులను ప్రజల సంక్షేమ పథకాలను పల్లెల్లోకి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలి అదేవిధంగా ములుగులో గడిచిన సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక మల్లంపల్లి నూతన మండలంగా ఏర్పాటుచేసి ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ గా చేసి ములుగు మండలాన్ని మున్సిపాలిటీగా చేసి ములుగు బస్సు డిపో ఏర్పాటు చేసి ములుగు అభివృద్ధి బాటలో ముందుగా ఉంది రాబోయే రోజుల్లో మరెన్నో అద్భుతాలు జరుగుతాయి కాంగ్రెస్ పార్టీ మరింత ముందుకు తీసుకోవడం కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని అదే విధంగా రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రతి ఒక్కరు నడుం బిగించి ఒక్క స్థానం కూడా ఇతర పార్టీలకు ఇవ్వకుండా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా ముందుకు వెళ్లాలని సూచించి కాంగ్రెస్ పార్టీ ముందు ముందు మరింత బలోపేతం కోసం నాలుగు టీసీ పరిధిలో టీసీల ప్రకారం క్లస్టర్లను నియమించడం జరిగింది...ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, మరియు నాయకులు, యూత్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## అలియాబాద్ గ్రామంలో నూతన చర్చి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్

సత్యమేవ జయతే- కొండాపూర్




కొండాపూర్ మండల పరిధిలో సోమవారం అలియాబాద్ గ్రామంలో నూతన చర్చి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్ పాస్టర్ జేబు రాజ్ పాస్టర్ ప్రసాదరావు ప్రత్యేక ప్రార్థనలు చేశారు అలియాబాద్ గ్రామ సంఘ సభ్యులు ప్రతి ఆదివారము మందిరంలో ఆహ్వానించాలన్న అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు విట్టల్ ,జనరల్ సెక్రెటరీ గోవర్ధన్ రెడ్డి, అలియాబాద్ గ్రామం మాజీ తాజా సర్పంచ్ పాహిమ్, ప్రభుదాస్ ,రత్నయ్య, పోచయ్య ,రవి, పెంటయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.